ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4

Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 462-L (RS)**

**Code No. : 462-L (RS)**

# ಡಿ.ಎಲ್.ಎಡ್. ದ್ವಿತೀಯ ವರ್ಷ

# D.El.Ed. SECOND YEAR

# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು — ಸಮಾಜ ವಿಜ್ಞಾನ (ಐಚ್ಛಿಕ ವಿಷಯ)

# FACILITATING LEARNING — SOCIAL SCIENCE (OPTIONAL)

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)

(Telugu Version)

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**

**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 22. 05. 2019 ]

Date : 22. 05. 2019 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60

Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*

*Register Number of the Candidate*

**భాగము – I**

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమెనది. ఏదేని సరెన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. సమాజ విజ్ఞానం ఈ విషయాన్ని విచక్షణచేయు / వివేచించు విషయం
   (A) భూతకాలపు పరికల్పనలను తెలిసికొను విషయజ్ఞానం
   (B) వర్తమానకాలపు పరికల్పనలను తెలిసికొను విషయజ్ఞానం
   (C) భవిష్యత్ దృష్టితో తెలిసికొను విషయజ్ఞానం
   (D) భూత భవిష్యత్ వర్తమానాల దృష్టితో తెలిసికొను విషయజ్ఞానం
2. విద్యాప్రణాళిక (కరిక్యులమ్) అనగా
   (A) ఒక విద్యార్థి గడించు పాఠశాలా మొత్తం అనుభవాలు
   (B) ఒక విద్యార్థి గడించెడి సమాజపు మొత్తం అనుభవాలు
   (C) ఒక అభ్యసనార్థి గడించెడి విజ్ఞానపు మొత్తం అనుభవాలు
   (D) పాఠశాల, సమాజం, విజ్ఞానపు అనుభవాల మొత్తం

3. ఒక భౌగోళిక ప్రదేశ స్థానాన్ని గుర్తించుటకు మనకు తోడ్పడు అంశం

(A) దిక్కులు (B) రంగులు

(C) ఎల్లలు (D) అక్షాంశ రేఖాంశాలు

4. భూగోళంలేని చరిత్ర అనగా

(A) చక్రంలేని చట్రం (B) నీరేలేని చట్రం

(C) భూస్వరూపాపాల చట్రం (D) చిత్రంలేని చట్రం

5. తరగతి ఉపాధ్యాయులకు బెంజమిన్ బ్లూంగారి పరిష్కృత వర్గీకరణ యొక్క ఉపయోగంగల అంశం

(A) నిర్మాణాత్మక సిద్ధాంతం బోధించుటకు

(B) పిల్లలకె అభ్యసనా అనుభవాలు రూపించుటకు

(C) పిల్లల అభ్యసనకె

(D) పిల్లల్ని బడికి రాబట్టడానికి

6. 'గ్రహించుట' ఈ వర్గానికి చెందిన క్రియాపదం ఏదనగా

(A) సర్దుకు పోవుట, సందర్భోచితంగా వివరించు, సూచించు

(B) వర్ణించు, సందర్భోచితంగా వివరించు, సూచించు

(C) లెక్కించు, వర్గీకరించు, ప్రశ్నించు

(D) వ్యాఖ్యానించు, ఎంపికచేయు, పరిశీలించు

7. కలుపుగోలు విద్య (ఇన్‌క్లూసివి) విద్య అనగా

(A) ఒక తరగతిలో విద్యార్థుల భేదభావాలన్ని తొలగించి, భిన్నత్వాలను గౌరవించ గుణాత్మక విద్యను అందించుట

(B) విద్యార్థుల బౌద్ధిక స్థాయి, ఆరోగ్య పరిస్థితి, దేహపు అంగాంగాల కార్యపటుత్వము భిన్నత్వాలుగల పిల్లలకు విద్యను అందించుట

(C) అభ్యసనా సామర్థ్యం ఎక్కువగాగల పిల్లలకు విద్యనందించుట

(D) ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు విద్యనందించుట

8. సమాజ విజ్ఞానానికి సంబంధించి ప్రశ్నలను ముందుంచుకుని వాటికి జవాబులు కనుగొను ప్రక్రియను

(A) సమస్యా పరిహార విధానం అంటారు

(B) పరిశోధనా విధానం అంటారు

(C) దృశ్యరూపపు సాంకేతికత అంటారు

(D) చర్చా విధానం అంటారు

9. భూగోళ తరగతిని మరింత ఆసక్తికరంగా మరియు కుతూహలభరితంగా తరగతి సన్నివేశాన్ని నిర్వహించుటకు తోడ్పడు సాధనం
   (A) పాఠ్యపుస్తకం (B) చిత్రాలు
   (C) గ్లోబు (D) నమూనాలు

10. శిశువు కేవలం అభ్యసనవే కాకుండా ఇతర కృత్యాలలో పాల్గొనుటను ఈ కింది విధంగా పేర్కొనవచ్చును
   (A) బౌద్ధిక వికాసం (B) మానసిక వికాసం
   (C) సౌందర్యోపాసన వికాసం (D) సర్వతోముఖ వికాసం

## భాగము – II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : 5 × 2 = 10

11. సమాజ అధ్యయనం అనుపేరుతో ఆచరణలోవున్న విషయం తరువాత సమాజ విజ్ఞానం అనిపేరుగాంచుటకు గల నాలుగు కారణాలు ఏమిటి ?

12. సమాజ విజ్ఞానపు ముఖ్యమైన ఉపశాఖలేవి ? పట్టీచేయండి.

13. ప్రపంచపు జనాభాలో ఎక్కువ మంది ఆసియా ఖండంలోనే ఉన్నారు. దీనికి నాలుగు భౌగోళిక కారణాలు తెల్పండి.

14. మీ ఉపాధ్యాయ తర్ఫీదు కాలంలో మీరు ప్రత్యక్ష బోధనను అనుసరించివుంటారు. కారణాలు తెల్పండి.

15. ఒక మంచి చర్చను ఏర్పాటు చేయుటకు మీరెటువయం చర్చలు చేపడ్డెదరు ?

16. సమాజ విజ్ఞానపు బోధనలో దినపత్రికలను ఉపయోగించుకుని ఎలా బోధించగలరు ?

17. సమాజ విజ్ఞానపు ఏవేని *రెండు* ఘటకాలకు నాణ్యతా విద్యను అందించుటకు తొలపారవ ( Television ) ను ఎలా ఉపయోగించుకోగలరు ?

18. నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనంయొక్క అవసరం ఏమిటి ?

## భాగము – III

కింది ప్రతి ప్రశ్నకు పర్యాయ ప్రశ్న ఇవ్వడమైనది వాటిలో **(a)** లేదా **(b)** లలో ఒకదానికి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) సమాజ విజ్ఞానపు అర్థం మరియు స్వాభావాన్ని వివరించండి.

*లేదా*

   b) సమాజ విజ్ఞానపు వ్యాప్తి తెలియజేస్తూ రెండు అంశాలను వివరించండి.

20. a) 5E విధానపు బోధన నిర్మాణాత్మకవాదానికి పూరకమైనది. ఎలా ?

*లేదా*

   b) పాఠశాల విద్యలో సమాజ విజ్ఞానానికి ప్రాముఖ్యత నివ్వబడింది. సమర్థించుకోండి.

21. a) భూగోళశాస్త్రం మనిషి జీవితంపై పరిణామం కల్గిస్తుంది. దీనిని ఐదు ఉదాహరణలతో నిరూపించండి.

*లేదా*

b) పౌరనీతిశాస్త్రం బోధనద్వారా పిల్లల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవచ్చును సమర్థించుకోండి

22. a) NCF – 2005 లో వ్యక్తపరచబడిన సమాజ విజ్ఞాన అభ్యసనా ఘటకాలను తెల్పండి.

*లేదా*

b) బెంజమిన్ బ్లూంగారి విద్యా ఉద్దేశాల వర్గీకరణంయొక్క మూడు క్షేత్రాలు ఏవి ? ఏదేని ఒక క్షేత్రపు ఉపక్షేత్రాలను / వర్గాలను పేర్కొనండి.

23. a) 5E లను పేర్కొనండి ? వాటిలో ఏవేని 2E లకు కృత్యాలను రాయండి.

*లేదా*

b) సమాజ విజ్ఞాన బోధనకు ఉపయోగించదగు విధానాలేవి ? వాటిలో ఏదేని ఒకదాన్ని సమాజ విజ్ఞాన బోధనకు ఎలా ఉపయోగించుకుంటారు ?

24. a) సమాజ విజ్ఞాన బోధనలో ఉపయోగించెడి కళారూపాలు ఏవి ? ఈ కళారూపాలలో ఏవేని *రెండింటిని* తరగతిలో ఎలా అన్వయించుకుంటారో తెల్పండి.

*లేదా*

b) చర్చ రకాలేవి ? వాటిలో ఏదేని ఒకదానిని తరగతిలో ఎలా అలవరచుకుందురో తెల్పండి.

25. a) నిరంతర సమగ్ర మూల్యాంకనం అనుష్టానికి ఎదురుగు *రెండు* సవాళ్ళకు పరిష్కారాలను సూచించండి.

*లేదా*

b) సమాజ విజ్ఞానపు తరగతిలో నిర్మాణాత్మక మరియు సంగ్రహణాత్మక మూల్యాంకనాన్ని ఎలా చేయగలరు ? ఐదు సలహాలను తెల్పండి.

26. a) ఘటక పరీక్ష ( Unit test ) అవశ్యకత ఏమిటి ? స్పష్టీకరించండి.

*లేదా*

b) పరిహార బోధన చేయునపుడు మునుపటి బోధనా విధానంకంటే వేరొక విధానాన్ని అనుసరించాలి. సమర్థించండి.